ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 02.04.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు అన్ని గ్రామాల్లో గ్రామసభలు జరుగుతున్నాయి.

2. భూ రికార్డుల నిర్వహణకు సంబంధించి కొత్తగా రూపొందించిన భూ భారతి పోర్టల్ ఈరోజు నుంచి అందుబాటులోకి రానుంది.

3. మహబూబాబాద్ కు మంజూరైన మెగా ఫ్రైట్ మెయింటనెన్స్ డిపోను తక్షణమే ప్రారంభించాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది.

4. నల్లమల్ల అడవుల్లోని ప్రతిష్టాత్మకమైన సలేశ్వరం జాతర రెండవ రోజు భక్త జన సంద్రంగా మారింది.

**గ్రామసభలు**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రమంతటా అన్ని గ్రామాల్లో ఈరోజు గ్రామ సభలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించిన సందేశాన్ని గ్రామ సభల్లో అధికారులు సందేశాన్ని చదివి వినిపిస్తారు. తాము పాలకులం కాదు... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నామని ముఖ్యమంత్రి తన సందేశంలో పేర్కొన్నారు. ప్రభుత్వ

పథకాలు అంటే కాగితాలపై కాదని, ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది తమ ప్రభుత్వం సంకల్పం అన్నారు. ఆ ఉద్దేశంతోనే "ప్రజాపాలన – ప్రగతిప్రణాళిక" పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఊరు వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలని, వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

డెస్క్

**భూ భారతి పొంగులేటి**

తెలంగాణలో భూ రికార్డుల నిర్వహణను మరింత పారదర్శకంగా మార్చేందుకు, భూ భారతి సమీకృత డిజిటల్ పోర్టల్ ఈరోజు నుంచి అందుబాటులోకి రానుంది. ఇది ధరణి స్థానంలో, ప్రజలకు సులభమైన సేవలను అందించేందుకు, ముఖ్యంగా భూవివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూపొందించబడిన ఆధునిక వ్యవస్థగా ప్రభుత్వం చెబుతోంది. ఈరోజు సాయంత్రం 4 గంటలకు రంగారెడ్డి జిల్లా మితాయిపల్లి గ్రామంలో భూ భారతి పోర్టల్ ను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవిష్కరిస్తారు.

డెస్క్

**సీతక్క**

ములుగు జిల్లాలోని పలు మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ...

బైట్ – సీతక్క

పిటిసి, ములుగు

**త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి**

త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి ఈరోజు నల్లగొండ లో పర్యటించారు. ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వాగతం పలికి

శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం త్రిపుర గవర్నర్ తో మంత్రి వెంకటరెడ్డి స్థానిక జిల్లా, రాష్ట్ర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాతో తనకున్న అనుబంధాన్ని గవర్నర్ గుర్తు చేసుకున్నారు.

పిటిసి, నల్గొండ

**గుత్తా**

నల్లగొండ జిల్లా ఊరుమడ్ల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను తీర్చేందుకు ప్రభుత్వం ఈ సభలు నిర్వహిస్తోందన్నారు.

పిటిసి, నల్గొండ

**బీఆర్ఎస్ కేంద్ర మంత్రి**

తెలంగాణలోని మహబూబాబాద్‌లో మంజూరైన మెగా ఫ్రైట్ మెయింటెనెన్స్ డిపోను తక్షణమే ప్రారంభించాల్సిందిగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు బీఆర్ఎస్ పార్టీ విజ్ఞప్తి చేసింది. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉప నేత వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో తన సహచర సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ లతో కలిసి మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు నిన్న వినతిపత్రం అందజేశారు. ఈ సదుపాయం భారతీయ రైల్వేకు ఒక వ్యూహాత్మక అవసరమని, ఇందులో ఫ్రైట్ రోలింగ్ స్టాక్ కోసం పీరియాడిక్ ఓవర్‌హాలింగ్, రెగ్యులర్ ఓవర్‌హాలింగ్, సిక్ లైన్ రైలు తనిఖీ సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఈ జాతీయ ప్రాధాన్యతకు మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లాలోని అనంతారంలో 409 ఎకరాలకు పైగా భూమిని ఉచితంగా కేటాయించడానికి ఇప్పటికే చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఈ డిపో నిర్మాణం ప్రధానమంత్రి గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా ఉందని వినతిపత్రంలో వివరించారు.

డెస్క్

**BREAK**

**హనుమాన్ జయంతి**

హైదరాబాద్ లో హనుమాన్ జయంతి వేడుకలు జరుగుతున్నాయి. కర్మన్‌ఘాట్ ఆలయం నుంచి హనుమాన్ శోభయాత్ర మొదలైంది. ఈ యాత్ర రాత్రి 8 గంటలకు తాడ్‌బండ్ హనుమాన్ ఆలయానికి చేరుకోనుంది. దాదాపు 14 ఉపయాత్రలు ప్రధాన యాత్రలో కలవనున్నాయి. ఈ నేపథ్యంలో నగరవ్యాప్తంగా ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి వచ్చాయి.

పిటిసి, హైదరాబాద్

**చిన్న హనుమాన్ జయంతి**

జగిత్యాల జిల్లా కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉదయం నుంచే ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్ ... బి. సత్యప్రసాద్, కలెక్టర్

పిటిసి, జగిత్యాల

**మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణి ప్రారంభం**

వేసవికాలం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల బియ్యం లబ్దిదారులకు ఒకేసారి పంపిణి చేయాలనీ నిర్ణయం తీసుకుందని కరీంనగర్ పౌర సరఫరా శాఖ అధికారి జి. నర్సింగరావు తెలిపారు. ఆయన ఈరోజు ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్ ... జి.నర్సింగరావు పౌర సరఫరా శాఖ అధికారి, కరీంనగర్

పిటిసి, కరీంనగర్

**సలేశ్వరం**

నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అడవుల్లో సలేశ్వరం క్షేత్రం భక్తుల శివనామస్మరణతో మార్మోగిపోతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు నిన్న మొదలైన సలేశ్వరం జాతరకు వస్తున్నారు. రేపు మధ్యాహ్నంతో ఈ యాత్ర ముగియనున్న నేపథ్యంలో ఈరోజు నల్లమల అడవిలో భక్తుల తాకిడి నెలకొంది. పోలీసులు 300 మందికి పైగా సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ సలేశ్వరం చేరుకొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పిటిసి,నాగర్ కర్నూల్

**ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం**

ఈరోజు ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం జరుపుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2వ తేదీన దీనిని జరుపుకుంటారు. ఆటిజం అనేది ఒక రకమైన మానసిక ఎదుగుదల మార్పు. వారి హక్కులను గౌరవించడానికి, వారి పట్ల అవగాహన, అంగీకారాన్ని పెంచడానికి ఐక్యరాజ్యసమితి 2007లో ఈరోజును ప్రకటించింది. ఈ సంవత్సరం "ఆటిజం మరియు మానవత్వం – ప్రతి ప్రాణానికీ విలువ ఉంది" అనే ఇతివృత్తంతో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

జీఎస్

**అంతర్జాతీయ పిల్లల పుస్తక దినోత్సవం**

ఈరోజు అంతర్జాతీయ పిల్లల పుస్తక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2వ తేదీన దీనిని జరుపుకుంటారు. పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించడం, బాలల సాహిత్యం ప్రాముఖ్యతను చాటిచెప్పడం ఈ రోజు ప్రధాన ఉద్దేశ్యం. ప్రపంచ ప్రఖ్యాత బాలల కథల రచయిత హన్స్ క్రిస్టియన్ అండర్సన్ పుట్టినరోజున ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సంవత్సరం "కథలను నాటండి, ప్రపంచం వికసిస్తుంది!" అనే ఇతివృత్తంతో జరుపుకుంటున్నారు.

జీఎస్

**వినతి**

నిర్మల్ జిల్లా బాసర నుంచి బిద్రెల్లి వరకు దేగం నుంచి బైంసా వరకు జాతీయ రహదారి నిర్మాణం చేపట్టాలని ముధోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్ ఎంపీ నాగేష్ తో కలిసి నిన్న రాత్రి డిల్లీ లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిసి విజ్ఞప్తి చేశారు. అలాగే, బాసర వద్ద గోదావరి నదిపై బ్రిడ్జికి రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని కోరారు.

పిటిసి, నిర్మల్

**కమిషనరేట్**

రాచకొండ విభజన తర్వాత కొత్తగా ఏర్పడిన మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ను అన్ని విభాగాలతో పటిష్టం చేస్తున్నారు. ఇప్పటికే ట్రాఫిక్, సైబర్ క్రైమ్ విభాగాలను పునర్వ్యవస్థీకరించగా.. కొత్తగా ఆర్థిక నేరాల విభాగం కూడా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు. ఇందుకోసం ప్రత్యేక నేర విభాగం పోలీసు స్టేషన్ ను మల్కాజ్ గిరి పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ప్రారంభించారు.

పిటిసి, మేడ్చల్